పేదోడి కంచంలో సన్న బువ్వ

- సీఎం కేసీఆర్ మానవీయ హామీ
- తెల్లరేషన్ కార్డుల ద్వారా పేదలకు సన్న బియ్యం పంపిణీ
- సామాజిక విప్లవానికి నాంది
- పేదల ఆకలి తీర్చింది నాడు ఎన్టీఆర్.. నేడు కేసీఆర్
- 93 లక్షల కుటుంబాలకు లబ్ధి

"దొడ్డు బువ్వ అనంగనే సగం ఆకలి చచ్చిపోతుంది. తినాలని లేకున్నా కాసిన్ని మెతుకులు నోట్లో కుక్కుకోవాలి. సగం కడుపుతోనే కాలం వెళ్లదీయాలి. ఇదీ పేదోడి దుస్థితి. తెలంగాణలోని పేదవాడు కడుపు నింపుకోవటమే కాదు.. సంపన్నులు తినే సన్నబియ్యం తినగలమని రుజువు చేయటమే కేసీఆర్ సంకల్పం. అందుకే మానవీయ దృష్టితో రేషన్ షాపుల ద్వారా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చారు. సన్నబియ్యం తొందరగా జీర్ణమై ఆరోగ్యంగా ఉంటారు. పైగా ఇది పౌష్టికాహారం కూడా.

హైదరాబాద్, అక్టోబర్ 19 (నమస్తే తెలంగాణ): పేదోడి ఆకలి తీర్చేందుకు బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ మరో విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నారు. పేదోడికి సన్న బువ్వతో కడుపు నిండా భోజనం పెట్టడమే లక్ష్యంగా రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో స్పష్టమైన హామీని పొందుపరిచారు. ఈ హామీపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది. ముఖ్యంగా పేదలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇకపై తమకు దొడ్డు బువ్వ తినే తిప్పలు తప్పుతాయని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ హామీతో సీఎం కేసీఆర్ పేదల జీవితాల్లో సామాజిక విప్లవానికి నాంది పలికారని అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుత దేశ రాజకీయాల్లో ఇదొక సంచలనంగా నిలుస్తుందని వ్యాఖ్యానిస్తున్నారు. సన్న బియ్యం పంపిణీ హామీ పలు రకాల సమస్యలకు పరిష్కారం చూపనున్నది. ఇటు పేదలకు సన్న బియ్యంతో కడుపు నిండా భోజనం పెట్టడంతో పాటు, రాష్ట్రంలో రేషన్ బియ్యం రీ సైక్లింగ్, అక్రమ రవాణా దందాకు ఫుల్‌స్టాప్ పడనున్నది.

సన్నాలు కొనుడు బంద్

రాష్ట్రంలో సుమారు 93 లక్షల తెల్ల రేషన్ కార్డులుండగా, ఇందులో 2.90 కోట్ల మంది లబ్ధిదారులు ఉన్నారు. వీరి కోసం ప్రతి నెల ప్రభుత్వం 1.83 లక్షల టన్నుల బియ్యాన్ని కేటాయిస్తున్నది. ఇందులో ప్రతినెల 1.40 నుంచి 1.50 లక్షల టన్నుల బియ్యం మాత్రమే లబ్ధిదారులు తీసుకెళ్తున్నారు. మిగిలిన కార్డుదారులు రేషన్ బియ్యం తీసుకోవటం లేదు. తీసుకున్నవారిలోనూ 50 శాతం మందే వినియోగించుకుంటున్నట్టు అధికారులు అంచనా వేస్తున్నారు. మిగిలినవారు తాము కొన్న రేషన్‌బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌లో కిలోకు రూ.6 నుంచి రూ.12 వరకు అమ్మి, బహిరంగ మార్కెట్‌లో రూ.40 – రూ.60 పెట్టి సన్న బియ్యాన్ని కొంటున్నారు. ఇలా పేదల ఆకలి తీర్చాలన్న ప్రభుత్వ ఆశయానికి ఇది గండి కొడుతున్నది. పైగా పేదలపై ఆర్థిక భారం పడుతున్నది. ఈ నేపథ్యంలో రేషన్‌లో సన్న బియ్యం పంపిణీ చేయాలని సీఎం కేసీఆర్ నిర్ణయించి ఈ హామీని ఇచ్చారు. పైగా, రేషన్ బియ్యం భారీ మొత్తంలో పక్కదారి పడుతున్నదన్న ఆరోపణలున్నాయి. వ్యాపారులు ఈ బియ్యాన్ని లబ్ధిదారుల నుంచి కొని మిల్లర్లకు అమ్ముతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మిల్లర్లు ఈ బియ్యాన్ని రీ సైక్లింగ్ చేసి సీఎమ్మార్‌లో ఎఫ్‌సీఐకి అంటగడుతున్నారన్న ఆరోపణలు ఎప్పటి నుంచి ఉన్నాయి. దీనిపై పలుమార్లు ఎఫ్‌సీఐ కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రస్తుతం సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయం రేషన్ బియ్యం రీసైక్లింగ్ దందాకు కూడా చెక్ పెట్టనున్నదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అంటే.. వందకు వంద శాతం సన్న బియ్యం పేదోడి ఇంటికే, నోటికే అందుతాయి.

ప్రభుత్వంపై 1,500 కోట్ల అదనపు భారం

పేదల సంక్షేమానికి ఎంత ఖర్చు పెట్టడానికైనా వెనుకాడని సీఎం కేసీఆర్.. సన్న బియ్యం పంపిణీ నిర్ణయంతో తనేంటో మరోసారి నిరూపించుకున్నారు. తెల్లరేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేయాలన్న హామీతో ప్రభుత్వంపై భారీ మొత్తంలో ఆర్థిక భారం పడనున్నది. అయినప్పటికీ ఆ భారాన్ని భరించేందుకు సీఎం కేసీఆర్ నిర్ణయించారు. సన్న బియ్యం హామీతో ప్రభుత్వంపై రూ.1,500 కోట్ల అదనపు భారం పడనున్నది. అంటే ఇకపై బియ్యం పంపిణీ కోసం ప్రభుత్వం ఏటా రూ.5,500 కోట్లు వెచ్చించాల్సి ఉంటుంది.

నాడు ఎన్టీఆర్.. నేడు కేసీఆర్

పేదల ఆకలి తీర్చేందుకు కృషి చేసిన నాయకులలో నాడు ఎన్టీఆర్.. నేడు కేసీఆర్ తప్ప మరో నాయకుడు లేరనే చెప్పుకోవాలి. 1983లో రూ.2కే కిలో బియ్యం పంపిణీ నిర్ణయంతో నాటి సీఎం ఎన్టీఆర్ సంచలనం సృష్టించారు. ఇప్పుడు సరిగ్గా 40 ఏండ్లకు మళ్లీ పేదల ఆకలి తీర్చేలా సీఎం కేసీఆర్ సంచలనం నిర్ణయం తీసుకున్నారు. నేటి పరిస్థితులకు అనుగుణంగా రేషన్‌గా సన్న బియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించారు. నాడు ఎన్టీఆర్ అమలు చేసిన రూ.2కే కిలో బియ్యం సమాజంలో సామాజికి విప్లవానికి నాంది పలికింది. ఇప్పుడూ కేసీఆర్ తీసుకున్న సన్న బియ్యం పంపిణీ నిర్ణయం మరోసారి సామాజికి విప్లవాన్ని సృష్టించనున్నది. పైగా, సన్నబియ్యం త్వరగా అరగటమే కాకుండా, పౌష్టికాహారం కూడా.

సన్నబియ్యం పేదలకు వరం

పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో కేసీఆర్ ప్రకటించటం సంతోషంగా ఉన్నది. మా లాంటి పేద కుటుంబాలు ఆకలితో అలమటించవద్దని సన్నబియ్యం పథకంతో మూడు పూటలు కడుపునిండా తినేందుకు అద్భుతమైన పథకం ప్రకటించారు. కేసీఆర్ సార్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మాకు ఎంతో భరోసా కల్పిస్తున్నాయి. సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటాం. మళ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయం.

- ఆంగోత్ గోపాల్‌నాయక్, మర్రిపల్లితండా, చారకొండ మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా

సుట్టాలు వచ్చినప్పడల్లా సన్నబియ్యం తెచ్చుకునేది

నెలకు ఐదారు కిలోల సన్నబియ్యం కొంటం. ఎప్పుడు ఎవలో ఒకరు సుట్టపోళ్లు వత్తరు. వాళ్లకు దొడ్డు బియ్యం పెడితే అయ్యో మీరింకా దొడ్డు బియ్యమే తింటండ్రా అని అంటే మనసు బాధపడేది. గందుకనే సన్నబియ్యం వండి వాళ్లకు పెడుతం. సీఎం కేసీఆర్ సారు సన్నబియ్యం ఇత్తమని చెప్పిన పటి నుంచి సంతోషమనిపిస్తున్నది.

-అందె శ్యామల గృహిణి, హుస్నాబాద్‌టౌన్, సిద్దిపేట జిల్లా

పేదోడు, ఉన్నోడికి ఒకే బియ్యం

గతంలో ఏ సీఎం మంచిబియ్యం(సన్న బియ్యం) పంపిణీ చేసే ఆలోచన చేయలేదు. సన్నబియ్యం పంపిణీతో పేదోడు, ఉన్నోడు ఒకే రకమైన భోజనం చేస్తారు. వాస్తవం గా మూడేండ్ల క్రితమే బీఆర్ఎస్ ప్రభు త్వం సన్నరకం ధాన్యం పండించాలని గ్రామాల్లో రైతులకు రైతు సమన్వయ కమిటీల ద్వారా సూచనలు చేసింది. ముఖ్యమంత్రి ఏది చేసినా, ఏ నిర్ణయం తీసుకున్నా అందులో ప్రజాసంక్షేమం కొట్టొచ్చినట్టు కనపడుతది.

-బానాపురం వెంకటేశ్, కేసీఆర్ సేవా దళం అధ్యక్షుడు, సిద్దిపేట జిల్లా

కేసీఆర్ సార్, పద్మక్కనే గెలిపించుకుంటం

బీడీలు చేసుకుని బతికే మాకు సీఎం కేసీఆర్ సార్ ఇక నుంచి సన్నబియ్యం ఇస్తడంటే మంచిగనిస్తుంది. ఇంత మంచి సీఎంను మేమెందుకు కాదంటం. కచ్చితంగా ఇప్పుడచ్చే ఎలక్షన్‌లో మళ్లీ గెలిపిస్తం. మేమంతా పద్మక్కను భారీ మెజార్టీతో ఎన్నుకుంటం. మా గ్రామాలు కూడా పద్మక్క ఎమ్మెల్యే అయినంకనే బాగుపడ్తున్నయ్. గిప్పుడు తెల్లరేషన్ కార్డులవారికి సన్నబియ్యం ఇస్తమంటుండు. కేసీఆర్ సార్‌నే గెలిపించుకుంటం.

-సార్గు భాగ్యమ్మ, రాయిలాపూర్ రామాయంపేట, మెదక్ జిల్లా

నా పెద్ద కొడుకు కేసీఆరే

- ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటేస్తా
- ఎవలు చెప్పినా నేను వినను
- వృద్ధురాలు ఎల్లవ్వ మనోగతం

ముథోల్, అక్టోబర్ 19 : 'ముఖ్యమంత్రి కేసీఆర్ నాకు పెద్ద కొడుకుకంటే ఎక్కువ. సొంతగా పుట్టినోళ్లే ఈ కాలంలో పట్టించుకుంటలేరు. కేసీఆర్ ఇస్తున్న పింఛన్‌తో సంతోషంగా బతుకుతున్నా. నాకు ఎవరు చెప్పే అవసరం లేదు. కారు గుర్తుకే ఓటేస్తా' అని నిర్మల్ జిల్లా ముథోల్ మండలం చింతకుంట గ్రామానికి చెందిన వృద్ధురాలు సాంగి ఎల్లవ్వ ఘంటాపథంగా చెప్తున్నది. గురువారం ఇంటింటి ప్రచారంలో భాగంగా తమ ఇంటికి వచ్చిన బీఆర్ఎస్ ముథోల్ మండల అధ్యక్షుడు అప్రోజ్‌ఖాన్, పార్టీ కార్యకర్తలు, సర్పంచ్ ఎదుట ఆమె చెబుతూ సంబురపడింది. దీన్ని కొందరు వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో వైరల్‌గా మారింది. 'కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలతోనే ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉన్నారని, మళ్లోపారి పింఛన్ పెంచుతామనడంతో సంతోషం కలిగింది. మేం కేసీఆర్ సార్‌తోనే ఉంటాం. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించుకుంటాం. ఎవరు చెప్పినా వారి మాటలు నేను వినను. సారే మాకు కావాలి' అని సాంగి ఎల్లవ్వ స్పష్టం చేసింది.



తెలంగాణభవన్‌లో దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ కే వాసుదేవరెడ్డి నేతృత్వంలో గురువారం నిర్వహించిన దివ్యాంగుల పెన్షన్ లబ్ధిదారుల కృతజ్ఞత సభలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్

ఆదిలాబాద్ జిల్లా తంతోలిలో జరిగిన బీఆర్ఎస్ ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతున్న ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వలస కూలీ గణేశ్ పటేల్

కేసీఆర్ స్కీంల సీఎం

- మా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ఒక్క పథకమూ తేలేదు
- బీఆర్ఎస్ సభలో ఛత్తీస్‌గఢ్ కూలీ

ఆదిలాబాద్, అక్టోబర్ 19 (నమస్తే తెలంగాణ): తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు బాగున్నాయని, ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క పథకాన్నీ ప్రవేశపెట్టలేదని ఆ రాష్ట్రానికి చెందిన వలస కూలీ తన మనోగతాన్ని వెల్లడించాడు. కనీస సౌకర్యాలు కల్పించడంలోనూ విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశాడు. గురువారం ఆదిలాబాద్ రూరల్ మండలంలోని తంతోలిలో జరిగిన బీఆర్ఎస్ ఎన్నికల ప్రచార సభలో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వలస కూలీ గణేశ్ పటేల్ మాట్లాడుతూ.. 'మాది ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం రాజనందిగాం జిల్లా డొంగ్రగాం. మా రాష్ట్రంలో ఉపాధి లేక ఆదిలాబాద్ జిల్లాకు వలస వచ్చాం. రెండేండ్లుగా ఇక్కడే ఉంటూ డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణ పనులు చేస్తున్నాం. తెలంగాణ ప్రభుత్వం ప్రజల కోసం బాగా పనిచేస్తున్నది. మా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాల హామీలు ఇస్తున్నది. కూలీల పరిస్థితి దుర్భరంగా ఉంది. మాకు రూ.300 కూలి దొరుకుతది. ఇక్కడ రూ.800 కూలి ఇస్తున్నరు. అందుకే దాదాపు 4 లక్షల నుంచి 5 లక్షల మంది రైతులు, కూలీలు పనులు లేక ఛత్తీస్‌గఢ్ నుంచి తెలంగాణకు వలసొచ్చి ఉపాధి పొందుతున్నారు. మా దగ్గర వృద్ధులకు రూ.300 పింఛన్ ఇస్తున్నరు. తెలంగాణలో రూ.2,016 ఇస్తున్నరు. పేదింటి ఆడపిల్లల వివాహాలకు మా ప్రభుత్వం సాయం చేయదు. తెలంగాణ సర్కారు రూ.1,00,116 ఇస్తున్నది. ఇక్కడి ప్రభుత్వం రైతుబంధు కింద ఎకరాకు రూ.10 వేల పెట్టుబడి సాయం అందజేస్తున్నది. మా రాష్ట్రంలో గర్భిణులు ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవిస్తే డబ్బులు రావు. ఇక్కడ రూ.12 వేలు ఇస్తున్నారు. మా దగ్గర రవాణా వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. రోడ్లపై సైకిల్ కూడా నడిపే పరిస్థితి ఉండదు. కరెంటు ఎప్పుడూ పోతది. చీకట్లోనే ఉంటం. తెలంగాణలో మారుమూల గ్రామాల్లో కూడా విద్యుత్తు వెలుగులు విరజిమ్ముతున్నాయి. తెలంగాణలో సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలు ప్రయోజనం పొందుతూ సంతోషంగా ఉన్నారు' అని వివరించాడు.

చోర్ కాంగ్రెస్

అవినీతి, కుటుంబపాలనపై రాహుల్ మాట్లాడటమా?

- చార్లెస్ శోభరాజ్, దావూద్‌ను మించిన ఘనుడు రేవంత్‌రెడ్డి
- కాంగ్రెస్‌నూ బీజేపీకి అమ్ముతడు
- దివ్యాంగులకు ప్రోత్సాహకాలు, ఉపకరణాలు అందిస్తున్నాం
- మరోసారి కేసీఆర్‌ను దీవించాలి
- దివ్యాంగుల కృతజ్ఞత సభలో మంత్రి కేటీఆర్ విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబర్ 19 (నమస్తే తెలంగాణ): దేశానికి సీ టీమ్ కాంగ్రెస్.. అంటే చోర్ కాంగ్రెస్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కే తారకరామారావు ఆరోపించారు. సోనియాగాంధీ, రాహుల్‌గాంధీపై నేషనల్ హెరాల్డ్ కేసులో విచారణ కొనసాగుతున్నదని, అలాంటిది అవినీతి గురించి రాహుల్ మాట్లాడటం సిగ్గు చేటు అని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ కే వాసుదేవరెడ్డి నేతృత్వంలో గురువారం నిర్వహించిన దివ్యాంగుల పెన్షన్ లబ్ధిదారుల కృతజ్ఞత సభలో కేటీఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర పర్యటనలో రాహుల్ చేసిన వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జవహర్‌లాల్‌నెహ్రూ కూతురు ఇందిరాగాంధీ.. ఆమె కొడుకు రాజీవ్‌గాంధీ.. ఆయన భార్య సోనియా గాంధీ.. ఆమె కొడుకు రాహుల్‌గాంధీ, కూతురు ప్రియాంకగాంధీ కుటుంబపాలన గురించి మాట్లాడటం సిగ్గుచేటు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ వ్యయమే రూ.80 వేల కోట్లు అని, అమెరికాకు చెందిన సంస్థలు సైతం ఆ ప్రాజెక్టుపై ప్రశంసలు కురిపించాయని తెలిపారు. ప్రాజెక్టు ఖర్చు కంటే అవినీతి ఎక్కువైందనటంపై మండిపడ్డారు. రాహుల్‌గాంధీ లీడర్ కాదని, రీడర్ అని.. స్థానిక కాంగ్రెస్ నేతలు రాసించ్చిందే చదువుతారని ఎద్దేవా చేశారు.

కేసీఆర్ ప్లకార్డు ప్రదర్శిస్తున్న దివ్యాంగుడు

"దేశానికి సీ టీమ్ కాంగ్రెస్. అంటే చోర్ కాంగ్రెస్. ఏ అంటే ఆదర్శ్, బీ అంటే భోపోర్స్, సీ కామన్‌వెల్త్ ఇలా చెప్పకుంటూ ఏ టు జెడ్.. ఆగస్టా నుంచి పాతాళంలోని బొగ్గు దాక దోచుకున్న పార్టీ కాంగ్రెస్సే

- మంత్రి కేటీఆర్

ఫ్లోరోసిస్ పాపం కాంగ్రెస్‌దే

కాంగ్రెస్, బీజేపీలు దివ్యాంగులను ఎన్నడూ మనుషులుగా కూడా చూడలేదని, కానీ నేడు ఓట్ల కోసం చాలా మాట్లాడుతున్నారని కేటీఆర్ ధ్వజమెత్తారు. ప్రధాని సొంత రాష్ట్రం గుజరాత్‌లో కేవలం 47 వేల మందికి, అదీ అనేక కొర్రీలు పెట్టి రూ.600–రూ.1,000 మాత్రమే పింఛను ఇస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పాలిత ఛత్తీస్‌గఢ్‌లో 1.25 లక్షల మందికి రూ.200 చొప్పున, కర్ణాటకలో రూ.1,100, యూపీ, రాజస్థాన్‌లో అంతే ఉన్నదని తెలంగాణలో మాత్రం రూ.4,000 ఇస్తామని కల్లబొల్లి మాటలు చెప్తున్నారని ధ్వజమెత్తారు. ఎవరూ అడగకముందే సీఎం కేసీఆర్ దివ్యాంగుల పింఛన్‌ను రూ.3,016 నుంచి రూ.4,016కు పెంచారని, 5.65 లక్షల మందికి అందిస్తున్నారని, గెలిచాక రూ.6,016కు పెంచనున్నట్టు వెల్లడించారు. తొమ్మిదేండ్లలో దివ్యాంగుల పింఛను కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.10,300 కోట్లు ఖర్చు చేసిందని చెప్పారు. దివ్యాంగులు సమాజాన్ని ప్రభావితం చేయగలరని, అందుకు సిరిసిల్లకు చెందిన దివ్యాంగ కవయిత్రి రాజేశ్వరిని ఉదహరించారు. దివ్యాంగులు ఒక్కొక్కరు సైనికుల్లా పనిచేసి పదిమందితో బీఆర్ఎస్‌కు ఓట్లు వేయించాలని విజ్ఞప్తి చేశారు.

రేవంత్ గజదొంగ

'రాహుల్‌గాంధీ పక్కన ఉన్న రేవంత్‌రెడ్డిని మించిన గజదొంగ లేడు. చార్లెస్ శోభరాజ్, దావుద్ ఇబ్రహీం కూడా రేవంత్ ముందు చిన్నోళ్లు. నాడు నోటుకు ఓటు. నేడు సీటుకు రేటు. రేపు రాష్ట్రం మొత్తాన్ని, కాంగ్రెస్‌ను కూడా బీజేపీకి టోకున అమ్ముతడు. అలాంటి నేతను పక్కన పెట్టుకుని అవినీతి గురించి మాట్లాడటమా?' అని అన్నారు. రూ.50 కోట్లు ఇచ్చి పీసీసీ అధ్యక్ష పదవి తెచ్చుకోవాల్సిన దుస్థితి కాంగ్రెస్‌దని, పార్టీ నేతలతో మాట్లాడితే రేవంత్ బాగోతాలను చెప్తారని అన్నారు. కాంగ్రెస్‌లో బీజేపీ ఏజెంట్, కోవర్ట్ రేవంతే అని ఆరోపించారు. గాడ్సేకు గాంధీభవన్‌ను అప్పగించారని చురకలు అంటించారు. తెలంగాణ ఉద్యమంలో రాజీనామా కూడా చేయని రేవంత్‌రెడ్డి, కిషన్‌రెడ్డికి దిమ్మతిరిగేలా ఓట్లతో జవాబివ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

దివ్యాంగుల సంక్షేమంలో ఆదర్శం

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ కింద అందరికీ ఇచ్చేలా కాకుండా దివ్యాంగులకు అదనంగా రూ.1.25 లక్షలు కలిపి మొత్తంగా రూ.2.25 లక్షలు నగదు ప్రోత్సాహాకాన్ని అందిస్తున్నామని కేటీఆర్ తెలిపారు. దివ్యాంగుల కు 2.75 లక్షలకుపైగా బ్యాటరీ వాహనాలు, వీల్‌చైర్లు, బధిరులు, అంధులకు అత్యాధునిక ఉపకరణాలను ఉచితంగా అందజేశామని వివరించారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో దివ్యాంగుల రిజర్వేషన్లను 3 నుంచి 4శాతానికి పెంచామని, డబుల్ బెడ్రూం, గృహలక్ష్మి ఇలా అన్ని పథకాల్లో 5 శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దుక్కుతుందని స్పష్టం చేశారు. అనంతరం దివ్యాంగుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై రూపకల్పన చేసిన 'దివ్యాంగుల బతుకుల్లో దినకరుడమ్మా.. దివ్యం గా వెలుగు వెదజల్లాడమ్మా' పాటను కేటీఆర్ ఆవిష్కరించారు.

"పుట్టుక నుంచి చావు వరకు ప్రభుత్వం అండగా ఉంటున్నది. సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యం అన్ని రంగాలను కేసీఆర్ బాగు చేశారు. కేసీఆర్ లాంటి నాయకుడు శతాబ్దానికి ఒక్కరు వస్తారు. అలాంటి నాయకుడి సారథ్యాన్ని మళ్లీ తెచ్చుకోవాలి.

- మంత్రి కేటీఆర్

దివ్యాంగుల్లో ఆత్మనిబ్బరం: వాసుదేవరెడ్డి

దివ్యాంగ సమాజం ఆత్మగౌరవంతో, ఆత్మవిశ్వాసంతో, ఆత్మనిబ్బరంతో జీవిస్తున్నారంటే ముఖ్యమంత్రి కేసీఆర్ వల్లేనని దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి తెలిపారు. గిఫ్ట్ ఏ స్మైల్ పిలుపుతో అనేక మంది దివ్యాంగుల్లో మంత్రి కేటీఆర్ వెలుగులు ప్రసాదించారని కొనియాడారు. దివ్యాంగుల కృతజ్ఞత సభకు విచ్చేసిన మంత్రి కేటీఆర్‌కు వాసుదేవరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీఎస్ఆర్టీసీ చైర్మన్ ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, మాజీ ఎంపీ డాక్టర్ మంద జగన్నాథం, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీనివాస్, సుధీర్‌రెడ్డి, వెంకటేశ్‌గౌడ్, చందర్‌రావు, దివ్యాంగుల ప్రతినిధులు రాజేశ్వరి, శ్రీనివాస్, మదర్‌పాషా, రాజు, చందర్, 2 వేల మందికి పైగా దివ్యాంగులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమశక్తుల పునరేకీకరణ

- సొంత గూటికి తిరిగి వస్తున్న ఉద్యమకారులు
- రాష్ట్ర అస్తిత్వాన్ని తొక్కేందుకు కాంగ్రెస్, బీజేపీ యత్నం
- కేసీఆర్ చేతిలోనే రాష్ట్రం సురక్షితమని వారి నమ్మకం

హైదరాబాద్, అక్టోబర్ 19 (నమస్తే తెలంగాణ): తెలంగాణపై కాంగ్రెస్, బీజేపీలు సృష్టిస్తున్న కల్లోల పరిస్థితులతో కలత చెందుతున్న ఉద్యమశక్తులు తిరిగి ఏకవుతున్నాయి. బీఆర్ఎస్ పార్టీయే తెలంగాణకు అసలైన రక్షణ అని భావించిన ఉద్యమకారులు, నాయకులు తిరిగి తమ సొంతగూటికి చేరుతున్నారు. పలు కారణాల వల్ల ఇతర పార్టీల్లోకి వెళ్లిన ఉద్యమకారులు, బుద్ధిజీవులు తెలంగాణ ఉద్యమం, బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్‌తో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటున్నారు. ఇతర పార్టీల్లో చేరిన తరువాత వాటి నాయకుల్లో ఉన్న కుత్సిత బుద్ధితో ఏకీభవించని సందర్భాలే అధికంగా ఉన్నాయని తిరిగి బీఆర్ఎస్‌లో చేరిన ఒక నేత పేర్కొన్నారు. తమ ప్రతిభ, అనుభవం, తమకున్న ప్రజాదరణ వంటివేవీ పట్టించుకోకుండా ద్వితీయశ్రేణి పౌరుల కిందజమ కడుతారని సదరునేత తెలిపారు. ఈ క్రమంలోనే తాము తిరిగి తమ సొంతగూటికి, మాతృసంస్థకు వస్తున్నామని అన్నారు.

కేసీఆర్‌కు ప్రత్యామ్నాయం లేదు

బీఆర్ఎస్ పార్టీకి, సీఎం కేసీఆర్‌కు ప్రత్యామ్నాయం ఎవరూలేరని, తెలంగాణ నేల అణువణువు తెలిసిన, ప్రజల అవసరాలు గుర్తించి వారిని కడుపులో పెట్టుకొని చూసే నేత ఒక్క కేసీఆర్ మాత్రమేనని ఇటీవల తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రజాకళాకారుడు ఏపూరి సోమన్న వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, బీజేపీలు మరికొన్ని పార్టీలతో కలిసి తెలంగాణ ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నాయని ఉద్యమశక్తులు గుర్తించాయి. సాధారణ సందర్భాల కన్నా ఎన్నికల సమయంలో ఆయా పార్టీల నేతలు తమ అసలు ఎజెండాను పక్కన బెట్టి కేసీఆర్‌ను దెబ్బకొడితే ఇక తమకు తిరుగే ఉండదని చేస్తున్న కుట్రలపై కరుడుగట్టిన ఉద్యమకారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల బతుకు చిత్రాన్ని మార్చటం కోసం దశాబ్దాల పాటు పోరాడి, రాష్ట్రాన్ని సాధించుకొని ఒక్కో రంగం ఒక్కోమెట్టు ఎక్కి మొఖం తెల్లబడుతుందనగానే అందరికండ్లు తెలంగాణ మీద పడ్డాయని వారు మండిపడుతున్నారు. గతంలో బీఆర్ఎస్‌ను వీడి ఇతర పార్టీల్లో చేరిన నేతలు తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ఏమాత్రం ఒప్పుకోకుండా రక్షణకవచంగా నిలబడిన కేసీఆర్‌కు అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు. మొదటి నుంచి సీఎం కేసీఆర్‌తో, బీఆర్ఎస్‌తో పనిచేసి కాంగ్రెస్, బీజేపీల్లో చేరిన నేతలు తిరిగి తమ సొంత ఇంటికి వస్తున్నారు. గత ఏడాది మునుగోడు ఉపఎన్నికల సమయంలో రాష్ట్ర శాసనమండలి తొలి చైర్మన్, టీఎస్జీవోలను తెలంగాణ ఉద్యమంలో నడిపించిన నాయకుడు స్వామిగౌడ్, బీఆర్ఎస్ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా, అధికార ప్రతినిధిగా వ్యవహరించిన ఉద్యమకారుడు దాసోజు శ్రవణ్, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్, తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరైన పల్లె రవి తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఇంకా అనేక మంది నాయకులు తమ మాతృసంస్థలో పనిచేయటానికి సన్నద్ధం అవుతున్నారని గురువారం జరిగిన పరిణామం స్పష్టం చేసింది. మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుతో తెలంగాణ ఉద్యమకారుడు, తెలంగాణ యువత పార్టీ స్థాపకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి భేటీ అయ్యారు. శుక్రవారం ఆయన తిరిగి పార్టీలో చేరనున్నారు. వీరితోపాటు కేసీఆర్‌కు అత్యంత ఆప్తుడిగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో పేరున్న ఉద్యమనాయకుడు చెరుకు సుధాకర్, మేడ్చల్ జిల్లాకు చెందిన నేత హరివర్ధన్‌రెడ్డి తదితరులు తిరిగి బీఆర్ఎస్‌లో చేరేందుకు సిద్ధం అవుతున్నారు. మొత్తంగా మంటి పనికైనా ఇంటోడే కావాలి అన్నట్టు మన ఇల్లును మనం చక్కదిద్దుకోవాలంటే మనవాడితో భుజం కలిపితేనే మనకు మంచిదని భావించి తిరిగి గులాబీ గూటికి చేరుతుండటం తెలంగాణ విజయంగా ఉద్యమకారులు పేర్కొంటున్నారు.

సొంత గూటికి జిట్టా!

మంత్రులు కేటీఆర్, హరీశ్‌తో భేటీ . నేడు బీఆర్ఎస్‌లో చేరిక

హైదరాబాద్, అక్టోబర్ 19 (నమస్తే తెలంగాణ): తెలంగాణ యువజన సంఘాల నేత, ఉద్యమకారుడు జిట్టా బాలకృష్